
Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 149 ఎడిటర్ : జి.రాజేష్ మంగళవారం 25 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


# నేత్రదానంపై మరింత అవగాహన పెరగాలి

- మూడేళ్లలో 13,803 కార్నియాల సేకరణ
- గత ఐదేళ్ల సేకరణలో ఇది 75 శాతం
- నేటి నుంచి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు
- వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**

రాష్ట్రంలో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన క్రమంగా పెరుగుతోందని, అయితే మరింత విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా సోమవారం మంగళగిరిలోని ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో అవగాహన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. నేత్రదానం ద్వారా కార్నియా సంబంధిత అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపును అందించవచ్చని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 2019-20 నుంచి 2023-24 వరకు ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 18,400 కార్నియాలను సేకరించారు. 2024-25 నుంచి 2026-27 జూలై వరకు మూడు ఆర్థిక

2లో



# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం



- కొత్త మొక్కజొన్న వంగడం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి
- విదేశీ హైబ్రిడ్ విత్తనాల వాడకాన్ని తగ్గించుకోవాలి
- స్వదేశీ విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- రైతులను సూచించిన రాధాకృష్ణన్
- సిఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్ హాజరు
- అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు
- ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

నూజివీడు,**ఐఎన్‌బిటైమ్స్**

మరాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్



## విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

- దర్శిలో రూ.27 కోట్లతో 132/33 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

రాష్ట్రంలో లో ఓల్టేజీ, విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో

## గోదావరి పుష్కరాలకు భారీ స్థాయిలో వైద్య సేవల ఏర్పాట్లు

- 525 ఘాట్లలో 1,110 వైద్య శిబిరాలు, 30 ఫీల్డ్ ఆసుపత్రులు
- 30,000 మందికి పైగా వైద్య సిబ్బంది మోహరింపు
- అంబులెన్స్‌ల కోసం ప్రత్యేక గ్రీన్ కారిడార్
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్




అమరావతి **ఐఎన్‌బిటైమ్స్**

గోదావరి పుష్కరాలు-2027ను పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా భారీ ఎత్తున ఏర్పాట్లు జరగబోతున్నాయి. గత పుష్కరాల సందర్భంగా భక్తులకు వైద్య సేవల్ని అందించడంలో ఎదురైన ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజులపాటు జరిగే పుష్కరాలకు 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు వస్తారన్న అంచనాలకు అనుగుణంగా చర్యలు

మిగతా 2లో

## ఎఇ కుటుంబంపై మాతమార్పిడి కోసం ఒత్తడి

- సామూహిక ఆత్మహత్య కేసులో దర్యాప్తు
- రెండు వేర్వేరు సూసైడ్ లేఖలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వెల్లడి



2లో

## కళ్యాణ లక్ష్మి కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

దివ్యాంగ వధువులకు సాయాం కొనసాగించాలని హైకోర్టు ఆదేశం




2లో

# శాఖల్లో సమర్థత సేవల్లో నాణ్యత

- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం డేటా ఇంటిగ్రేషన్
- డెంగీ, మలేరియా నివారణకు హాట్‌స్పాట్‌ల గుర్తింపు
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**

ఏఐ అసిస్టెంట్, డిజి వెరిఫై, డేటా లేక్, బ్లాక్ చెయిన్ వంటి సాంకేతికతను వినియోగించుకుని ఆన్‌లైన్ సేవలు మరింత సులభతరం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పని లేకుండా సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా అందిస్తున్న 1,204 సేవలకు సంబంధించి డేటా ఎంట్రీ సమాచారాన్ని మరింత సంక్షిప్తం చేయాలన్నారు. సర్టిఫికేట్స్ అప్‌లోడ్ చేసే పని లేకుండా డేటా ఇంటిగ్రేషన్ జరగాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ సమీక్షలో వివిధ శాఖల పనితీరు, పురోగతి గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలు మరింత సమర్థత పెంచుకోవాలని, నాణ్యమైన సేవలు అందించడమే

## శ్రీశలైం నీళ్లు ఎత్తిపోస్తుంటే ఏం చేస్తున్నారు.

- నీటిని ఎత్తిపోస్తుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్, **ఐఎన్‌బిటైమ్స్**

కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలువునా దోచుకుంటోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. నీటిమట్టాలు తక్కువగా ఉన్నా వివిధ ఛానళ్ల ద్వారా నీళ్లను ఎపి తరలిస్తున్నా తెలంగాణ చోద్యం చూస్తోందని అన్నారు. తెలంగాన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు.

మిగతా 2లో

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper

మంగళవారం 25-8-2026

## శాఖల్లో సమర్థత -- సేవల్లో నాణ్యత

లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**క్రాప్ అలర్ట్‌లపై పర్యవేక్షణ:**

ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో పంటల పరిస్థితిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈసారి వ్యవసాయ దిగుబడులు సాధారణం కన్నా 20 శాతం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా కృష్ణా డెల్టాకు సెప్టెంబర్ నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు అందించగలమని చెప్పారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు సమృద్ధిగా నీరందించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే సాగు మొదలు పెట్టని చోట వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలని నిర్దేశించారు. రైతులకు ఎప్పటికప్పుడు క్రాప్ అలర్ట్ పంపడంతో పాటు దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇందుకోసం ఏపీటీఎస్ అనలిటిక్స్ కూడా వినియోగించుకుని అవేర్‌తో సమన్వయం చేసుకోవాలని సీఎం అన్నారు. తాగునీటి వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు. అటు మలేరియా, డెంగీ కేసుల నివారణకు హాట్ స్పాట్ లు గుర్తించి, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అయితే గత ఏడాది ఇదే సమయానికి 1,361 డెంగీ కేసులు నమోదైతే ఈ ఏడాది ఇప్పటికి 401 కేసులు నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో కార్బన్ న్యూట్రల్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రెన్యువబుల్ ఎనర్జీపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సోలార్ రూఫ్ టాప్‌లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## ఎఇ కుటుంబంపై మాతమార్పిడి కోసం ఒత్తడి

కాకినాడ,ఆగస్ట్24 ఏఈ నూకరాజు కుటుంబం సామూహిక ఆత్మహత్య కేసులో దర్యాప్తు కొనసాగుతోందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. నూకరాజు, ఆయన కుమార్తె సౌజన్య వేర్వేరుగా రాసిన సూసైడ్ నోట్‌లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ రెండింటిలోనూ రైఫిల్ షూటింగ్ కోచ్ సాధిక్‌ఖాన్ వేధింపులతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పేర్కొనడంతో అతడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఏఈ నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు రియాన్స్ రెడ్డి గోదావరిలో దూకారు. రియాన్స్ ప్రాణాలతో బయటపడగా మిగిలిన ముగ్గురు మృతిచెందారు. రాజమహేంద్రవరంలో తొలుత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం. నూకరాజు వద్ద, సౌజన్య స్కూటీలో రెండు సూసైడ్ నోట్‌లు దొరికాయి. మతం మారాలని సౌజన్యపై సాధిక్ ఒత్తిడి తెచ్చాడని ఎస్పీ వెల్లడించాడు. ఆమె మామ భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సర్పవరం పీఎస్‌లో కేసు నమోదు చేయగా, నిందితుడు సాధిక్‌ఖాన్ కోసం కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి 10 పోలీసు బృందాలతో ఐదు రాష్ట్రాల్లోగాలింపు చేపట్టామని అన్నారు. చివరికి యూపీలోని మేరఠ్‌లో అతడి ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేశాం.

## అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

న్యూఢిల్లీ,ఆగస్ట్24:అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు.

ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది. అయితే ఇరాన్ మాత్రం ఈ ఆంక్షలను ఎదుర్కొంటామని స్పష్టం చేస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ ఇప్పటికే కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలు భారీగా తగ్గాయి. ఈ వారాంతంలో 20 కంటే తక్కువ వాణిజ్య నౌకలు మాత్రమే హోర్ముజ్ గుండా వెళ్లినట్లు నౌకాయాన సమాచారం వెల్లడించింది. హోర్ముజ్ ద్వారా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

హైదరాబాద్,ఆగస్ట్24 తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ పథకాల కింద సాధారణ లబ్ధిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాలకు భారీ స్థాయిలో వైద్య సేవల ఏర్పాట్లు

(మొదటి పేజి (తరువాయి)

ఉండాలనిస్పష్టం చేశారు. మంగళగిరి ఎపిఐఐసిలోని వైద్య, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అన్ని విభాగాల అధిపతులతో మంత్రి సోమవారంనాడు రెండు గంటల పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షుణ్ణంగా చర్చించారు. ఇందులో చర్చించిన ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖ తరఫున తీసుకునే చర్యలకు సుమారు 490 సివిల్ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రాథమిక స్థాయిలో రూ. 93 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ అంచనా వ్యయాన్ని తగ్గించేందుకు మరోసారి లోతుగా పున:సమీక్షించి అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ నిర్మాణాలు, ఇతర ముఖ్య చర్యలపై ముఖ్యమంత్రి స్థాయిలో కూడా చర్చించాల్సి ఉంటుందని, అందుకు అధికారులు సన్నద్ధం కావాలని వెల్లడించారు.గత పుష్కరాల్లో 225 ఘాట్లను ఏర్పాటు చేయగా, ఈసారి మరో 300 ఘాట్లను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కాకినాడ, పోలవరం జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయనున్నారు. ఘాట్లను భక్తుల రద్దీ ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించారు. అత్యధికంగా కోనసీమలో 175, తూర్పుగోదావరిలో 167 ఘాట్లు ఉన్నాయి.

భక్తుల ఆరోగ్య రక్షణకు 1,110 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి అదనంగా 950 ఫస్ట్ ఎయిడ్ పోస్టులు, 300 హెల్త్ పోస్టులు, 30 ఫీల్డ్ ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకురానున్నారు.




ప్రతి ఘాట్‌లో అవసరానికి అనుగుణంగా వైద్య బృందాలు, ఆక్సిజన్, అత్యవసర పరికరాలు, స్ట్రెచర్లు, వీల్‌చైర్లు సిద్ధంగా ఉంచనున్నారు. భక్తుడికి ఘాట్ వద్ద ప్రాథమిక చికిత్స అందించి.. అవసరమైతే పీహెచ్‌సీ/సీహెచ్సీ, అక్కడి నుంచి ఏరియా లేదా జిల్లా ఆసుపత్రి, చివరగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి/మెడికల్ కాలేజీకి తరలించేలా బహుళ అంచెల వైద్య రిఫరల్ వ్యవస్థను అమలు చేయనున్నారు.గత పుష్కరాల్లో అంబులెన్సులు జనసందోహంలో చిక్కుకోవడం ప్రధాన సమస్యగా మారింది. ఈసారి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించారు. అంబులెన్సుల కోసం ప్రత్యేకంగా భౌతిక బారికేడ్లతో మార్గాలు ఏర్పాటు చేయనున్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రీన్ కారిడార్‌ను అమలు చేస్తారు. మొత్తం 523 వాహనాలను రంగంలోకి దించనున్నారు. 108 అత్యవసర అంబులెన్సులు, 104 మొబైల్ హెల్త్ యూనిట్లు, మాతా-శిశు సేవలకు ప్రత్యేక వాహనాలు వృద్ధులు, దివ్యాంగుల కోసం ఫీడర్ వాహనాలు 19 బోటు అంబులెన్సులు నడపనున్నారు.

## శ్రీశైలం నీళ్లు ఎత్తిపోస్తుంటే ఏం చేస్తున్నారు.

ఒకవైపు శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం 854 లెవల్‌లో గేట్లు తెరిస్తే పోతిరెడ్డి పాడు, పక్కన మల్యాల, హంద్రినీవా ఇది ఒక సిస్టమ్.. మరోవైపు అదే శ్రీశైలం ప్రాజెక్టులో 840 అడుగుల వద్దే ఒక టన్నెల్ 19.2 కిలోమీటర్ల టన్నెల్‌ను తవ్వి ముందుకు తీసుకొని పోయి రిజర్వాయర్‌ను కట్టారు. దాని పేరు నల్లమల సాగర్ అని అన్నారు. 43 టీఎంసీల యూజబుల్ వాటర్ అని వాళ్లు లెక్క చెబుతున్నరు. కానీ అది 53 టీఎంసీల రిజర్వాయర్. కట్టేశారు.. టన్నెల్స్ అయిపోయాయి. ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్ దగ్గర ఉండేట్వంటి అప్రోచ్ కెనాల్ అక్కడుండే గేట్లు తెరిస్తే చాలు.. శ్రీశైలం నీళ్లు 854 లెవల్ పోతిరెడ్డిపాడు అయిపోగానే.. శ్రీశైలం 854 లెవల్‌కు డౌన్ అయింది అంటే 840 లెవల్‌లో ఉండే వెలిగొండ రిజర్వాయర్ ద్వారా నీళ్లు తీసేస్తరు. నాలుగున్నర లక్షల ఎకరాల కోసం ప్రకాశం జిల్లా మార్కాపురం ఏరియా, నెల్లూరు, కడప జిల్లా కలిపి 33 మండలాల్లో నాలుగున్నర లక్షల ఎకరాలకు ఉద్దేశించినట్వంటి ఈ వెలిగొండ ప్రాజెక్టును ఆగస్టు 31న వాళ్లు ప్రారంభోత్సం చేసుకోవడానికి ఏర్పాటు చేసుకుంటున్నరు. ఎక్కడ పడుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి.. ఎక్కడున్నవ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏం చేస్తున్నరు మీరు.. ? అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్న నీళ్లు నల్లగొండకు, పాలమూరుకు ఇయ్యనీకే చేతనైతలేదు. పాలమూరు-రంగారెడ్డి తయారై ఉన్న సిస్టమ్‌ను ఆపరేట్ చేయడానికి చేతనైతలేదు మీకు.. మిగిలిన పనులు పూర్తి చేయనీకి చేతనైత లేదు. అది కూడా మనం దిగువన పెట్టిన వనరు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం

కార్నికా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలనుఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్నికా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్‌పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి.. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రాసెసింగ్ పెరిగితేనే ఉత్పత్తులకు విలువ:**

ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక



సంపదను ఆర్జించే ఆవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రాడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించుకుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం.

## నేత్రదానంపై మరింత అవగాహన పెరగాలి

సంవత్సరాల్లోనే 13,803 కార్నియాలు సేకరించారు. ఇది గత ఐదేళ్లలో సేకరించిన మొత్తం కార్నియాల్లో 75 శాతానికి సమానం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సంవత్సరాల ప్రకారం పరిశీలించినప్పుడు 2023-24లో 5,039 కార్నియాలు సేకరించగా, 2024-25లో 6,112కు చేరాయి. ఏడాదిలో 1,073 కార్నియాలు అదనంగా సేకరించడంతో 21.3 శాతం వృద్ధి నమోదైంది. 2025-26లో 5,872, 2026-27లో జూలై వరకు 1,819 కార్నియాలు సేకరించారు.

**కర్నూలు, విశాఖ కంటి ఆసుపత్రుల్లోనూ...**

కర్నూలు, విశాఖపట్నంలోని ప్రాంతీయ కంటి ఆసుపత్రుల్లో ఐ బ్యాంకుల ఏర్పాటుకు అవసరమైన అత్యాధునిక పరికరాలను రూ.80 లక్షలతో సమకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. సేకరించిన కార్నియాలను అక్కడ భద్రపరిచి, అవసరమైన వారికి అమర్చేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా కార్నియా సేకరణ కొనసాగుతోందని చెప్పారు. బోధనాసుపత్రుల్లో వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి నుంచి కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్నియాలను సేకరిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా బోధనాసుపత్రుల్లో వివిధ అనారోగ్య కారణాలతో ప్రాణాలు విడిచిన వారి నుంచి కార్నియాలు సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఆమోదంతో రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఎల్వీ ప్రసాద్, శంకర, పుష్పగిరి కంటి ఆసుపత్రుల ద్వారా కార్నియాల సేకరణ జరుగుతోంది. వీటిని ఐ బ్యాంకుల్లో భద్రపరచి అవసరమైన వారికి శస్త్ర చికిత్స ద్వారా కంటి వెలుగు (కెరటో ప్లాస్టి) ప్రసాదిస్తున్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖతో ఒప్పందం కుదుర్చుకున్న ఎల్‌వీ ప్రసాద్, శంకర, పుష్పగిరి కంటి ఆసుపత్రుల సహకారంతో కార్నియాల సేకరణ జరుగుతోందని మంత్రి తెలిపారు. సేకరించిన కార్నియాలను ఐ బ్యాంకుల్లో భద్రపరిచి, అవసరమైన వారికి శస్త్రచికిత్స ద్వారా చూపును కొనసాగుతున్న ఈ ప్రక్రియను ప్రభుత్వపరంగా కూడా అందుబాటులోకి తీసుకురావడానికి కర్నూలు, విశాఖపట్నంలోని ప్రాంతీయ కంటి ఆసుపత్రులను అత్యాధునిక పరికరాలతో సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

దర్శి,విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. దర్శి నియోజకవర్గంలోని శివరామపురంలో రూ.27.66 కోట్లతో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో ఆర్డీఎస్ఎస్ కింద రూ.90 కోట్లతో పనులు చేపట్టామని, విద్యుత్ శాఖకు సంబంధించి మొత్తం రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్) కింద రూ.8 వేల కోట్లతో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.6 వేల కోట్లతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు.

# గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థను సందర్శించిన ఉపరాష్ట్రపతి



## విత్తనాలు, పరిశోధనశాలను పరిశీలించిన సి.పి రాధాకృష్ణన్

ఏలూరు, ఆగస్టు 24 (ఆర్ఎన్ఏ): ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థలో చేపడుతున్న నాన్-జీఎంఓ మొక్కజొన్న వంగడాల అభివృద్ధి, విత్తనాల ఉత్పత్తి, పరిశోధన, నాణ్యతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. సంస్థలోని మొక్కజొన్న విత్తనాల విభాగంతో పాటు విత్తనాల పరిశోధనశాలను ఉపరాష్ట్రపతి సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిశోధనా కార్యక్రమాలను ఆసక్తిగా పరిశీలించారు. నాన్-జీఎంఓ మొక్కజొన్న వంగడాల అభివృద్ధి, వాటి ప్రత్యేకతలు, రైతులకు అందించే ప్రయోజనాలు, విత్తనాల నాణ్యతా ప్రమాణాలపై సంస్థ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.పి.పి.పట్టాభి రామారావు సంస్థ కార్యకలాపాలు, నాన్-జీఎంఓ మొక్కజొన్న వంగడాల అభివృద్ధి, విత్తన పరిశోధన, ఉత్పత్తి విధానాలు తదితర అంశాలపై ఉపరాష్ట్రపతికి వివరించారు. ఈ మొక్కజొన్న వంగడాల అభివృద్ధి ద్వారా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వ్యవసాయ రంగంలో పరిశోధన, సాంకేతికతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. మొక్కజొన్న సాగులో ఆధునిక పరిశోధనా విధానాలను అనుసరిస్తూ అధిక నాణ్యత కలిగిన విత్తనాల అభివృద్ధికి సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉపరాష్ట్రపతి బ్యాటరీ కారులో ప్రయాణించి కార్యక్రమం నిర్వహించే వేదిక వద్దకు చేరుకున్నారు. అంతకుముందు భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్‌కు అధికారులు ,మంత్రులు, ప్రజాప్రతినిధులు, గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థ ప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ముసునూరులోని గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థ ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సి. పి . రాధాకృష్ణన్ కు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి లోకేష్, రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఏలూరు రేంజ్ ఐజిపి జీవీజీ అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, గోర్మే పాప్‌కార్న్‌కా సంస్థ యాజమాన్య ప్రతినిధులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.


# కీసర గ్రామం లో పెసరమెల్లి జీవరత్నం ని పరామర్శించిన మాజీ శాసనసభ్యుడు డాక్టర్ జగన్మోహన్ రావు



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 24 :
కంచికచర్ల మండలం కీసర గ్రామంలో గుండె శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తన వ్యక్తిగత డ్రైవర్ పెసరమెల్లి రమేష్ తండ్రి జీవరత్నం ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పరామర్శించి, తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బండి మల్లికార్జున రావు, వేమా సురేష్ కంచికచర్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై అధికారుల పత్తా ఎక్కడ..?

### ఆగస్టులో ఎన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు...!




ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 24 శేరిలింగంపల్లి ప్రతినిధి: రోజురోజుకు కల్తీలు. అక్రమ వ్యాపారాలు. కిరాణా షాపులలో కాలం చెల్లిన వస్తువుల విక్రయాలు. కల్తీ పాలు. ఆవు నెయ్యి. మంచి నూనె. ఎన్నో వస్తువులు. త్రాగునీరుతో పాటు కల్తీ వస్తువులను వికరించి సొమ్ము చేసుకుంటున్న రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం లేదని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపి రెడ్డి కాలనీ. గోపి నగర్. చందానగర్. మియాపూర్. కొండాపూర్. ప్రాంతాలలో కల్తీ విక్రయాలు త్వరగా సాగుతున్నాయని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి. నిత్యవసర సరుకులలో కల్తీ జరగడంతో అనేక రోగాలపాలై ఆస్పత్రుల పాలవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని. ప్రజలు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారులు రేషన్ షాపులలో బియ్యం పంపిణీ తో పాటు షాంపూ. గోధుమపిండి. సబ్బులు. ఇతర పిండి వస్తువులు అక్రమంగా వ్యక్రయిస్తున్న నేటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

# విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి:ఎస్ఎఫ్ఐ కళ్యాణ్

- ఎస్ఎఫ్ఐ పరకాల మండల నూతన కమిటీ ఎన్నిక




ఐ ఎన్ బి టైమ్స్ పరకాల ఆగస్టు 24:
ఈరోజు ఎస్ఎఫ్ఐ పరకాల మండల సమావేశం లో నూతన కమిటీ నియమించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పాల్గొని కమిటీ ని ఎన్నిక చేశారు. ఆయన మాట్లాడుతూ ఈరోజు పరకాల మండల కమిటీ వేయడం, మండల అధ్యక్షుడిగా బొచ్చు ఈశ్వర్,మండల కార్యదర్శిగా కోగీల సాయి తేజ, ఉపాధ్యక్షుడిగా రాహుల్ ను నియమించడం సంతోషంగా ఉంది అని అన్నారు. పరకాల మండలంలో ఉన్న విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు పరకాల మండలంలో ఉన్న మూసి వేసిన ప్రభుత్వ స్కూలను మళ్లీ ప్రారంభించేంతవరకు పోరాటం చేయాలన్నారు.పరకాల పట్టణంలో ఉన్న విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ సహాయ కార్యదర్శి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారం

### -- మా ప్రథమ ప్రాధాన్యత



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 24 శేరిలింగంపల్లి ప్రతినిధి:
ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు కాలనీలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వివరించి,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కమీషనర్ తో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లు,వీధి దీపాలు,పార్కుల అభివృద్ధి,శ్మశానవాటిక అభివృద్ధి తదితర సమస్యలపై ఆదేశించామన్నారు,ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు .
ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌడ్,మన్నేపల్లి సాంబశివ రావు,కావూరి ప్రసాద్,పట్వారీ శశిధర్,రాజేష్,కటారి వెంకట్,సయ్యద్ తహేర్ హుస్సేన్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అసలైన బిఆర్ఎస్ లీడర్ ఎవరు...?

### నేనంటే నేను.. పోటీ పడుతున్న కార్యకర్తలు...!



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 24 శేరిలింగంపల్లి ప్రతినిధి: నేనంటే నేనే. రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో నేనే గెలుస్తాను. తెలంగాణ ఉద్యమంలో నేనే పోరాడాను. నన్ను నమ్మండని ప్రజల్లోకి వెళుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా నలుగురు ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు ఉ కుమ్మడిగా ప్రజలను ఆకట్టుకునే విధంగా ఆ పార్టీ నేత కేటీఆర్ తో ఫోటోలు దిగి ప్రజలలో ప్రచారానికి పరుగులెత్తిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎవరికి బీఫారం ఇస్తుందో తెలియదు. ఇప్పటి నుండే కార్యకర్తలే నేతలుగా చెప్పుకుంటూ ఒకరి పైన ఒకరు పోటా పోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఏ పార్టీ లీడర్ ని అడిగిన ఎన్నికలలో కేటీఆర్ నాకే సీటు ఇస్తాడని చెప్పుకుంటూ ప్రచారాలు చేయడంతో ప్రజలు ఎవరిని నమ్మాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. తెలంగాణ విభజన కోసం ఉస్మానియా విద్యార్థులు. జర్నలిస్టులు. కుల సంఘాలు. ఊకుమ్మడిగా సంఘటితమై ఉద్యమంలో భాగం పంచుకొని ఉద్యమించారు. ఆనాడు ప్రజల పోరాటమే నేటి తెలంగాణ ఫలితం. ఈనాటి నేతలేము మేమే తెలంగాణ విభజనలో పాల్గొన్నామని చెప్పుకోవడం సమంజసమని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు.

# పేదల వైద్య సహాయానికి

### ఎల్. ఓ. సి అందజేసిన లంక లితీష్



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఆగస్టు 24 :
పేద ప్రజలకు వైద్యపరంగా అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు కృషి చేస్తున్నారని, మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ అన్నారు.చంద్రుగూడెం గ్రామం లో పరసా బాలకృష్ణ వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సిఫారసుతో రూ. 49,803/- విలువైన ఎల్.ఓ.సి. మంజూరైంది. మంజూరైన ఎల్.ఓ.సి.ను చంద్రుగూడెం గ్రామంలో మోర్ల రోశాలు, ఎమ్ ఎన్ ఆర్ ఫౌడేషన్ ముప్పిడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పరసా బాలకృష్ణ కు లంక లితీష్ అందజేశారు.ఈ సందర్భంగా లితీష్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.
ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణమే స్పందిస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోర్ల రోశాలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవ లక్ష్య సాధనకు ఏర్పాట్లు హనుమకొండ కలెక్టర్

### - గ్రీవెన్స్ లో పాల్గొన్న కలెక్టర్.. 283 దరఖాస్తులు..!



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగస్టు 24:వనమహోత్సవంలో జిల్లాకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ప్రజల భాగస్వామముతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు.సోమవారం రాష్ట్ర అడవి పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఇది ఇలా ఉండగా హనుమకొండ కలెక్టరేట్ సమీకృత భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,అదనపు కలెక్టర్ ఎన్. రవి (రెవిన్యూ) పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 283 ఫిర్యాదులు అందాయి. జిల్లా అధికారుల నుంచి 135,రెవెన్యూ డివిజన్ అధికారుల నుంచి 22,మండల అధికారుల నుంచి 126 అర్జీలు వచ్చాయి.ప్రజావాణి ఫిర్యాదులను శాఖల వారీగా పరిశీలించి త్వరగతిన పరిష్కరించాలని అన్నారు.

# హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఘనంగా "ఒగ్గు కథ యూనివర్స్ 2026 హానర్స్ "

### స్థాయి పురస్కారాల ప్రధానం- బేరి.రామచందర్ యాదవ్





ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 24 శేరిలింగంపల్లి ప్రతినిధి : ఒగ్గు కళాకారులను గుర్తించి అవార్డులు అందించిన డాక్టర్ కుమార్ స్వామిని బేరి రామచందర్ యాదవ్ అభినందించారు.తెలంగాణకు చెందిన గొప్ప జానపద కళారూపమైన ఒగ్గు కథ పరిరక్షణ, ప్రాచుర్యం. కళాకారుల గౌరవార్థం "ఒగ్గు కథ యూనివర్స్ 2026 హానర్స్" హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను ఎంపిక చేసి హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీలోని సావిత్రి బాయి పూలే ఆడిటోరియంలో కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒగ్గు కథను తరతరాలకు అందిస్తూ, ఈ సంప్రదాయ కళారూపాన్ని సజీవంగా కొనసాగిస్తున్న కళాకారులను గౌరవించడం తెలంగాణ జానపద కళా చరిత్రలో ఒక విశిష్టమైన సందర్భమని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఈ కార్యక్రమానికి లేఖ ద్వారా తన సందేశాన్ని పంపగా సభలో చదివి వినిపించారు. ఆయన తన సందేశంలో, "25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను సన్మానించడం అభినందనీయమైన విషయమని తెలిపాయి. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రొఫెసర్ జాలీ పుతుశ్శేరి డా. జి. కుమారస్వామిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం మాస్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన, శిర్తా వ్యాఖ్యాతలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్, ప్రొఫెసర్ వెంకట రమణ, శ్రీకో ప్రాజెక్ట్స్ ఛైర్మన్ మెచినేని శ్రీనివాసరావు, ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి, జ్యోతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. జ్యోతి రెడ్డి దుడిపాల, హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ హెడ్,జీ డా. జి. కుమారస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రావుల కృష్ణ, హైదరాబాద్ విశ్వవిద్యాలయంప్రొఫెసర్ జాలీ పుతుశ్శేరి, హెడ్, సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీస్, హైదరాబాద్ విశ్వవిద్యాలయంప్రముఖ టెలివిజన్ నటుడు విజయ్ యాదవ్; శివ పాలేపు, అధ్యక్షుడు, స్టూడెంట్ యూనియన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సింగారపు రాజ్ కుమార్, సెలక్షన్ కమిటీ హెడ్, తెలంగాణ రచయిత, కవి ప్రవీణ్ మాచవరం, ప్రముఖ సామాజిక సేవకులు, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ నంద కుమార్ యాదవ్ , కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులందరూ నిర్వాహకులను అభినందిస్తూ, తెలంగాణ జానపద కళాకారులకు గుర్తింపు కల్పించడం, రాష్ట్ర జీవన సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు పరిరక్షించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మరో ప్రధాన ఆకర్షణగా "గాడ్స్ ఇన్ ది వాయిస్" అనే ఒగ్గు కథపై రూపొందించిన ఆంగ్ల భాషలో తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఒగ్గు కథలోని కళాత్మక వైభవం, సాంస్కృతిక ప్రాధాన్యతను సమగ్రంగా ఆవిష్కరించిన ఈ డాక్యుమెంటరీకి విశేష ప్రశంసలు లభించాయి.

# 5వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు స్పాట్ అడ్మిషన్లు



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 24:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026 –27 విద్యా సంవత్సరానికి బాలికలకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన కాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి సుధా కృష్ణ తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈనెల 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు మడికొండలోని బాలికల గురుకుల పాఠశాలకు హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# కుకట్‌పల్లి గృహ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

### ఈటల రాజేందర్ డిమాండ్



ఐ ఎన్ బి టైమ్స్ కుకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 24,

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కుకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ నివాసితులను దీర్ఘకాలంగా వేధిస్తున్న గృహ, భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కుకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.

గృహ కేటాయింపులకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం, ప్రభుత్వ గృహ పథకాల ఆలస్యం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తగినంతగా లేకపోవడం వల్ల పరిపాలనా లోపాలు చోటుచేసుకుంటున్నాయని రాజేందర్ ఆరోపించారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఇుఔ) చెందిన లబ్ధిదారులు విధానపరమైన జాప్యాలు, కేటాయింపులపై ఉన్న అనిశ్చితి కారణంగా చాలా కాలంగా వేచి ఉండాల్సి వస్తోందన్నారు.

అధికారులు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, కేటాయింపు ప్రక్రియను సరళీకరించాలని, అర్హులైన వారికి వీలైనంత త్వరగా ఇళ్లను అందించాలని ఆయన కోరారు. కుకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రజా స్థలంపై అక్రమ ఆక్రమణలు, అనధికార ఆక్రమణలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా భూమిని దుర్వినియోగం చేయడానికి లేదా లాక్కోవడానికి చేసే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, గృహ సంస్థలను ఆయన కోరారు.కేంద్ర---రాష్ట్ర సంస్థల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని ఎంపీ చెప్పారు. మౌలిక సదుపాయాల నిధులు సమకూర్చేందుకు, చాలా ఏళ్లుగా నిలిచిపోయిన నివాస అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి సహకారం పెరగాలని అన్నారు. ప్రాజెక్టుల ఆలస్యం లబ్ధిదారులను మాత్రమే కాదు, మౌలిక వసతులపై కూడా ఒత్తిడిని పెంచుతుందని వివరించారు.

ప్రభావిత కుటుంబాలకు ఎంపీ భరోసా ఇచ్చారు. తమ సమస్యలను నేరుగా కేంద్ర గృహ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అవసరమైన పరిపాలనా మార్గాల్లో ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుని, సమయానికి ఉపశమనం కల్పించడంతో పాటు బాధ్యతను కూడా నిర్ధారించే లక్ష్యంతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో గృహ హక్కులు, ప్రజా భూ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజలు, రాజకీయ వర్గాల దృష్టి మరింతగా కేంద్రీకృతమైంది. కేటాయింపు వివాదాలు, భూమికి సంబంధించిన ఫిర్యాదులు, ఆలస్యమైన పౌరాభివృద్ధి పనులపై స్పష్టమైన టైమ్‌లైన్‌ను సంబంధిత శాఖలు ఇప్పించాలని నివాసితులు కోరుతున్నారు.

# కుకట్‌పల్లి సర్కిల్‌లో సి.ఎం.సి అధికారులు కూల్చివేత చర్యలు ప్రారంభం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 24 క్రమశిక్షణతో నిబంధనల అమలు జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. కమిషనర్ సూచనల మేరకు కుకట్‌పల్లి సర్కిల్ పరిధిలో కూల్చివేత (డిమాలిషన్) కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. పట్టణంలో చట్టపరమైన నిబంధనలు పాటించేలా, ఉల్లంఘు నలపై కఠిన చర్యలు కొనసాగిం చడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.సోమవారం అధికారులు ఎల్ఐజి 532, 7వ ఫేస్, కుకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో కూల్చివేత చర్య చేపట్టారు. సంబంధిత అధికారుల ఆదేశాల ప్రకారం, అమలులో ఉన్న చట్టపరమైన మరియు నిబంధనలకు అనుగుణంగా చర్యను నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి బృందాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ డిమాలిషన్ డ్రైవ్‌లో పాల్గొని, అవసరమైన చర్యలను విధానబద్ధంగా పూర్తి చేసినట్లు వివరించారు.సైట్‌లో అధికారుల సమన్వయంతో, నిర్ణీత ప్రక్రియలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచనల మేరకు అవసరమైనప్పుడు మరిన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు. కుకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నియమాలు పాటించేలా తదుపరి చర్యలు కూడా కొనసాగుతాయని తెలిపారు.


నివాసితులు, ప్రజలు మున్సిపల్ ఆదేశాలకు సహకరించాలని, అలాగే అమలులో ఉన్న నిబంధనలను పాటించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కోరారు.

# ఇంటింటి అభివృద్ధి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కన్నా లక్ష్మనారాయణ



ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండల ప్రతినిధి ఆగస్టు 24:రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామం నందు జరిగిన 2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ.కూటమి నాయకులు కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించిన శాసన సభ్యులు కన్నా.అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించాం .ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చేందుతుంది .ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించగలుగుతున్నాము .కూటమి నాయకులు అందరూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని సూచించిన శాసన సభ్యులు కన్నా. ఈ కార్యక్రమంలోవివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లేడీస్ హాస్టల్‌లో చిలకలూరిపేట సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని యామిని (24) అనుమానాస్పద మృతి



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 24హైదరాబాద్ కూకట్‌పల్లి కే పి హెచ్ బి పరిధిలోని ప్రైవేట్ లేడీస్ హాస్టల్‌లో చిలకలూరిపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని యామిని (24) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది

తోటి స్నేహితురాళ్లు బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి గది తలుపులు లోపల నుంచి గడియ పెట్టి ఉండటంతో అనుమానం వచ్చి తెరిచి చూడగా యామిని మృతి చెందినట్లు గుర్తించారు

సమాచారం అందుకున్న కెపిహెచ్బి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మృతురాలు గతంలో పండరీపురంలో నివాసం ఉండగా, ప్రస్తుతం కావూరు గ్రామంలో కుటుంబం ఉంటోంది.

తండ్రి సుబ్బారావు హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.

తల్లిదండ్రులు లక్ష్మి, సుబ్బారావు కన్నీరుమున్నీరవుతున్నారు

కేసు నమోదు చేసిన పోలీసులు యామిని మృతికి దారితీసిన కారణాలపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# నూకరాజు భార్య మీనా మృతదేహం లభ్యం

కాకినాడ,ఆగస్టు 22 పిఠాపురం పంచాయతీరాజ్ శాఖ ఏఈ నూకరాజు భార్య మీనా మృతదేహం శనివారం లభ్యమైంది. ఆత్మహత్య చేసుకున్న 7 రోజుల తర్వాత ఆత్రేయపురం మండలం మూలస్థానం అగ్రహారం దగ్గర గోదావరిలో మీనా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. గత ఆదివారం రాత్రి భార్య, కుమార్తె, మనవడితో సహా నూకరాజు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రోడ్‌కం రైలు బ్రిడ్జిపై నుంచి గోదావరి నదిలో దూకారు. మనవడు కార్తికేయ నదిలో ఈదుకుంటూ ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ నెల 17వ తేదీన నూకరాజు, 20వ తేదీన సౌజన్య మృతదేహాలు లభ్యమయ్యాయి. ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో నిందితుడు సాదిక్ ఖాన్ పోలీసులకు పట్టుబడినట్టు తెలిసింది. గత కొద్ది రోజులుగా తప్పించుకు తిరుగుతున్న అతడిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతడిని పట్టుకునేందుకు కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి పది ప్రత్యేక బృందాలు వెళ్లాయి. హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, ముంబయి, ఢిల్లీలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఆరు రోజులుగా అణువణువూ గాలించాయి.

# మహాకాళిలో శుక్రాచార్యుడి పాత్ర పరిచయం




బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా కనిపించనున్న చిత్రం 'మహాకాళి' సినిమాకు పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శుక్రాచార్యుడి పాత్రను పరిచయం చేస్తూ 'శుక్రాచార్య వార్ క్రై' అనే క్యాప్షన్‌తో ఓ పవర్‌ఫుల్ వీడియోను పంచుకున్నారు. ఇందులో శ్రియా రెడ్డి మహాకాళిగా నటించారు. వచ్చే ఏడాది జనవరి 8న ఈ సినిమా విడుదల కానున్నట్లు టీమ్ తెలిపింది. 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది. 'మహాకాళి' గ్లింప్స్‌తో గూస్‌బంప్స్.. శుక్రాచార్యుడి వార్ క్రైతో పాన్ ఇండియా సంచలనం! 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది.



# రాకాలో ఐశ్వర్య లక్ష్మి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్స్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.

తాజాగా ఈ సినిమాలో నటి ఐశ్వర్య లక్ష్మి కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా కాకుండా విభిన్నమైన, ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆమె పాత్రలో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఆమె పాత్ర ఎలా ఉంటుంది? అల్లు అర్జున్ పాత్రతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే విషయాలపై చిత్రబృందం ఇంకా ఎలాంటి అధికారిక వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం ముంబైలో ఈ చిత్ర షూటింగ్ జరుగుతుండగా, త్వరలోనే ఐశ్వర్య లక్ష్మి కూడా షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందనిసమాచారం. ఇప్పటికే ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.




# 80 కోట్ల మార్క్ దాటిన ఇరుముడి


రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా రికార్డులు సృష్టిస్తోంది. తమిళంలో ఈ సినిమాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చెన్నైలో జరిగిన ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణం ఈ నగరంలోనే ప్రారంభమైందని తెలిపారు. 'ఇరుముడి'కి జీవీ ప్రకాశ్ హృదయంతో సమానం. ఎడిట్ రూమ్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (నేపథ్య సంగీతం) లేకుండా చూసినప్పుడే.. ఇది విజయం సాధిస్తుందని అర్థమైంది. ÷–లకైమాక్స్ చూసిన తర్వాత థియేటర్‌లలో మగవారితో పాటు చిన్న పిల్లలు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఆ దృశ్యాలు నిజంగా హృదయాన్ని హత్తుకుంటున్నాయి' అని రవితేజ అన్నారు. ప్రియా భవానీ శంకర్ గొప్ప నటి అని ప్రశంసించారు. ఈ సినిమా తెలుగులో విజయం సాధించినట్లే.. తమిళంలోనూ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'ఇరుముడి' చిత్రానికి ఓవర్సీస్‌లోనూ మంచి స్పందన వస్తోంది. నార్త్ అమెరికాలో వన్‌మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. ఈ క్లబ్‌లో చేరిన రవితేజ మొదటి చిత్రం ఇదే కావడం విశేషం.

# వారణాసిపై మరో సంచలన వార్త

***వివిధ భాషల కోసం 1600 మంది డబ్బింగ్ ఆర్టిస్ట్‌లు***




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దాదాపు రూ. 1,400 కోట్లభారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది.'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో, 50కి పైగా అంతర్జాతీయ, ప్రాంతీయ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇంత భారీ స్థాయిలో సినిమాను వివిధ భాషల్లోకి తీసుకెళ్లే విషయంలో రాజమౌళి ప్రత్యేకమైన విధానాన్ని ఎంచుకున్నారట. ప్రస్తుతం సినిమాల డబ్బింగ్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి టెక్నాలజీలను ఉపయోగించడం పెరుగుతోంది. అయితే 'వారణాసి' విషయంలో మాత్రం రాజమౌళి ఈ విధానానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నటీనటుల గొంతులోని సహజత్వం, భావోద్వేగాలు, డైలాగ్ డెలివరీలోని తీవ్రత ప్రతి




భాషలోనూ ప్రేక్షకులకు సరిగ్గా చేరాలంటే స్థానిక ప్రొఫెషనల్ డబ్బింగ్ ఆర్టిస్టులే కీలకమని రాజమౌళి భావిస్తున్నారట.

# విడుదలకు ముందే టాక్సిక్ రికార్డులు

యశ్ కథానాయకుడిగా గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'టాక్సిక్: ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఆగస్టు 21న ప్రారంభమైన బుకింగ్స్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో.. విడుదలకు ముందే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తాజా ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం తొలి రోజు కోసం భారత్‌లో డైరెక్ట్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.21.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇప్పటి వరకు 13,591 షోలకు గాను దాదాపు 5.55 లక్షల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఇక హోల్డ్‌లో ఉంచిన సీట్లతో కలిపి చూస్తే ఈ మొత్తం ఏకంగా రూ.30.14 కోట్లు దాటాయని ట్రేడ్ వర్గాల చెబుతున్నాయి. ముఖ్యంగా హోమ్ స్టేట్ కర్ణాటకలో ఈ సినిమా బుకింగ్స్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. అక్కడ ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు నమోదైనట్లు




వార్తలు వస్తున్నాయి. పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'టాక్సిక్' మేనియా కనిపిస్తోంది. హిందీ బెల్ట్‌లో ఇప్పటికే రూ. 7.35 కోట్లకు పైగా బుకింగ్స్ జరగగా, నార్త్ అమెరికా (యూఎస్) ప్రీమియర్ బుకింగ్స్ ద్వారా 1.63 లక్షల డాలర్ల (రూ.1.56కోట్లు) వసూళ్లు వచ్చాయి. విదేశాల్లో ఈ సినిమా 260 లొకేషన్లలో, 709 ప్రాంతాల్లో రిలీజ్‌కానుంది.